క్లుప్తంగా

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



తాడిపత్రిటౌన్: తాడిపత్రి పురపాలక పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీలో గురువారం టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ఏర్పాటు చేసిన దాదాపు 50 అడుగుల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ ఫ్లెక్సీలకు లబ్ధిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. గృహాల ప్రారంభోత్సవానికి వేలాదిగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు హాజరవడంతో పరిసరాలు సందడిగా మారాయి. క్షీరాభిషేకం నిర్వహిస్తున్న సమయంలో జై జగన్ నినాదాలు మార్మోగాయి.

ఇంజినీరింగ్ ఫలితాల విడుదల



ఫలితాలు వెల్లడిస్తున్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్ జయలక్ష్మి, శాంతి

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం ఫస్టియర్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను గేట్స్ యాజమాన్యంతో కలసి జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు విడుదల చేశారు. గేట్స్ ఇంజినీరింగ్ కాలేజ్ అటానమస్ హోదా వచ్చాక మొదటిసారి పరీక్ష ఫలితాలను వెల్లడించారు. జేఎన్‌టీయూ ప్రొఫెసర్ కె.జయలక్ష్మి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శాంతి ఫలితాలు వెల్లడించారు. మొత్తం 60.74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు



ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్

పెద్దవడుగూరు: పెద్దపప్పూరు, పెద్దవడుగూరు మండలాల్లోని ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించబోమని ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, యాడికి సర్కిల్ సీఐ రోషన్ గురువారం హెచ్చరించారు. ట్రైనీ డీఎస్పీగా నియమితులైన హేమంత్‌కుమార్ యాడికి సర్కిల్ సీఐ శిక్షణ నిమిత్తం బాధ్యతలు చేపట్టారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంతో ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రెండు మండలాలకు సంబంధించి ఫ్యాక్షన్ గ్రామాల్లోని నాయకులు, పాత కేసుల్లోని నేరస్తుల కదలికలపైన నిఘా పెట్టామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. అనంతరం పెద్దవడుగూరు, తెలికి, చింతలచెరువు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి




పుట్లూరులో రికార్డులు పరిశీలిస్తున్న రమ

పుట్లూరు/యల్లనూరు: ప్రజలు, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అన్నారు. గురువారం పుట్లూరు మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ పన్ను వసూలుకు కృషి చేయాలని స్థానిక గ్రంథాలయాధికారి జయరాములును ఆదేశించారు. అలాగే యల్లనూరు మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆమె తనిఖీ చేశారు గ్రంథాలయంలో సభ్యత్వాన్ని పెంచాలని లైబ్రేరియన్ ప్రకాష్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో అటెండర్ రామచంద్ర, పాఠకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించండి

గుంతకల్లుటౌన్: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని హౌసింగ్ సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య ఆదేశించారు. గురువారం జగనన్న లేఅవుట్-1లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంటి నిర్మాణం ఇసుక, సిమెంట్ సకాలంలో అందిస్తున్నారా? బిల్లులు పడ్డాయా? లేదా అని ఆయన లబ్ధిదారులను ఆరాతీశారు.

అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట



గుత్తి రూరల్: మండలంలోని మార్నేపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి అంకాలమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు
- ఘనంగా 'వైఎస్సార్ ఆసరా' సంబరాలు
- హాజరైన ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



హాజరైన మహిళా సంఘం సభ్యులు



మహిళలకు 'ఆసరా' చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో చెల్లించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుని రుణం తీర్చుకోవాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వీరాంజనేయులు మహిళలను కోరారు. గురువారం శింగనమల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్ర పటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మహిళ సంఘాల అప్పులన్ని తీర్చుతానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత అక్క, చెల్లెమ్మలను మోసం చేశారన్నారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం మహిళ సంఘాల హామీని నెరవేర్చారన్నారు. నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాలకు సంబంధించి వైఎస్సార్ ఆసరా ద్వారా 48,287 మందికి రూ.169.40 కోట్లు నాలుగు విడుతల్లో అందించారన్నారు. మహిళలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా స్థానిక సంస్థల్లోనూ 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, విద్యా దీవెన, మహిళల పేరుతో ఇంటి పట్టాలు, వైఎస్సార్ సున్న వడ్డీ, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ కాపు నేస్తం, జగనన్న చోదోడు ఇలా అనేక పథకాలు మహిళల పేరుతో అందించారన్నారు.

చంద్రబాబును నమ్మొద్దు..

వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు అబద్దపు హామీలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆ హామీలను నమ్మొద్దన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి గతంలో మాదిరిగానే మోసం చేస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తారని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైస్ ఎంపీపీ విజయ, నరసింహులు, నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెన్నకేశవులు, బండి లలిత, కళ్యాణి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మూడ్ గీతా, మండల కో ఆప్షన్ మెంబర్ ఆలీ, ఎంపీటీసీ సునీత, సర్పంచ్‌లు బొమ్మన గోపాలరెడ్డి, ఏపీఎం నారాయణస్వామి, సీసీలు, అనిమేటర్లు, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌పీతోనే వంద రెట్ల అభివృద్ధి



ప్రచారం చేస్తున్న అనంతపురం పార్లమెంట్, తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్తలు మాలగుండ్ల శంకరనారాయణ, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



మోటార్ ఆన్ చేసి నీటి సంపు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పటి వరకూ చేసిన అభివృద్ధికి వంద రెట్ల అభివృద్ధిని భవిష్యత్తులో చేసి, చూపాలంటే మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని అనంతపురం పార్లమెంట్, తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ కోరారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలసి పట్టణంలోని అశోక్ పిల్లర్ వద్ద నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు సీబీ రోడ్డు వెంబడి పర్యటించారు. రహదారికి ఇరువైపులా ఉన్న వాణిజ్య సముదాయపు అంగళ్లు, వ్యాపారులను ఆత్మీయంగా పలుకరించుకుంటూ ముందుకు సాగారు. సిద్ధిబాష దర్గాలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారులతో మాట్లాడారు. గత పాలకుల హయాంలోని తాడిపత్రి.. ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాలనలోని తాడిపత్రిని అందరూ ఒకసారి గమనించాలని శంకరనారాయణ కోరారు. ఎమ్మెల్యే చొరవతో తాడిపత్రి అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తులో ఇంతకు రెట్టింపు అభివృద్ధిని తాడిపత్రివాసులు కోరుకుంటే తప్పక వైఎస్సార్సీపీకి మద్దతు పలకాలన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను తాడిపత్రిలో ఎగురవేయించినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మరో మారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వ్యాపారులను వారు కోరారు.

గన్నెవారిపల్లి కాలనీలో నీటి సంపు ప్రారంభం..

తాడిపత్రిటౌన్: మండలంలోని గన్నెవారిపల్లిలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన తాగునీటి సంపును గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. జలజీవన్ స్రవంతి కార్యక్రమంలో భాగంగా దాదాపు రూ.57.21 లక్షల వ్యయంతో 2 లక్షల లీటర్ల కెపాసిటీ గల నీటి సంపు నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంపు నిర్మాణంతో గన్నెవారిపల్లి కాలనీలో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించామన్నారు. కాలనీలో కొత్తగా 300 ఇళ్లకు కొళాయి కనెక్షన్ అందజేసామన్నారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీరాములు, ఏఈ విజయ్య, ఆలూరు రామేశ్వరరెడ్డి, ఎంపీటీసీ రవి, పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, విద్యార్థి విభాగం నాయకుడు మనోజ్ కాశి, ప్రదీప్‌రెడ్డి, ధనుంజయనాయుడు, బాబ్జీనాయుడు, మధుసూదన్‌రెడ్డి, రాజారెడ్డి, స్టోర్ ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి కోరారు. తాడిపత్రి పట్టణంలోని 17 వ వార్డులో గురువారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. 2019 నుంచి ఇప్పటి వరకూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాలనలో తాడిపత్రి ప్రజలు ప్రశాంత జీవనం సాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు దూల్ల రఘు, బాల కుళ్లాయప్ప, పక్కీరప్ప, రాజేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ మార్గం అనుసరణీయం



మహాభోగ్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



ఎమ్మెల్యే, జెడ్పీ సీఈఓను సన్మానిస్తున్న ట్రస్టు సభ్యులు

గుత్తి రూరల్: సంత్ సేవాలాల్ మహరాజ్ మార్గం అందరికీ అనుసరణీయమని, ఆయన మార్గంలో అందరూ నడవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నిధియా దేవి వైఖోమ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని సేవాగఢ్‌లో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంత్యుత్సవాల్లో గురువారం వారు పాల్గొన్నారు. సేవాలాల్ ఆలయంలో వారు ప్రత్యేక పూజల అనంతరం ప్రాకారోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భక్తులు సేవాగఢ్‌కు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోని 25 కోట్ల బంజారాలకు ఏకైక ఆలయం గుంతకల్లు నియోజకవర్గంలో ఉండటం గర్వంగా ఉందన్నారు. సేవాగఢ్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.2లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం ట్రస్టు సభ్యులు ఎమ్మెల్యే, జెడ్పీ సీఈఓ, ఎస్టీ కమిషన్ సభ్యుడిని తలపాగా, శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పా వెంకటేష్, ఎంపీటీసీ వీరన్నగౌడ్, ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథరావు, ఉపాధ్యక్షుడు కేశవనాయక్, సభ్యులు రవీంద్రనాయక్, అశ్వత్థనాయక్, బాలనాయక్, తహసీల్దార్ భారతి, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలోకి చేరిన ట్యాక్సీడ్రైవర్లు

గుంతకల్లుటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సూచించారు. గురువారం రాత్రి పట్టణానికి చెందిన 20 మంది ట్యాక్సీడ్రైవర్లు ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ నాయకుడు జయప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో డ్రైవర్లు ఎర్రిస్వామి, సుల్తాన్, అమరేష్, మల్లికార్జున, మదన్‌మోహన్‌రెడ్డి, నారాయణస్వామి, మోహన్, లేపాక్షి, రాజు, సునీల్, భాస్కర్, రవి, సుధాకర్ రెడ్డి, మురళీ, రాకేష్, ఓబుళపతి, కిరణ్ తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు మంజునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, జేసీఎస్ పట్టణ, మండల కన్వీనర్లు జింకల రామాంజినేయులు, గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ఆస్పత్రుల అభివృద్ధి



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు: గుంతకల్లు ఏరియా ప్రభుత్వాస్పత్రికి సంబంధించి గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని జగనన్న ప్రభుత్వం ఈ నాలుగేళ్లు చేసి చూపిందని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఐటీ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జరిగిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించి రోగులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిని నిర్మించినప్పుడు ఎంత అభివృద్ధి జరిగిందో.. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్లలో రెట్టింపు అభివృద్ధి జరిగి ఆస్పత్రి ముఖ చిత్రం మారిపోయిందన్నారు. దాదాపు రూ.15 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం ఖర్చు చేసిందదన్నారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కృషి ఫలితంగా బ్లడ్ బ్యాంకు, బయో కెమిస్ట్రీ ఫుల్లీ ఆటో అనలైజర్ ఏర్పాటు చేయడంతోపాటు త్వర్లోనే డయాలసిస్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పూర్తిస్థాయిలో వైద్యులను నియమించడంతోపాటు అవసరమైన మందులు అందుబాటులోకి తెచ్చారన్నారు. ప్రభుత్వాస్పత్రులు మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు పవన్‌కుమార్, నారప్ప తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సేవారత్న అవార్డులు



యాడికి: సేవారత్న పురస్కారం పొందిన వలంటీర్లతో జేసీ కేతన్‌గార్గ్, జెడ్పీ చైర్మన్ గిరిజమ్మ




గుత్తి మండలం బసినేపల్లి వలంటీర్ షాకీర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యాడికి/గుత్తి రూరల్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లకు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ సేవారత్న అవార్డులతో పాటు నగదు బహుమతులు అందించారు. యాడికి మండల కేంద్రంలోని నంబర్-1, -2, -3 సచివాలయాలు, చందన, నిట్టూరు గ్రామ సచివాలయాల్లోని వలంటీర్లుగా విధులు పఠాన్ రజియా, రూపా ఆదినారాయణ, ఇస్మాయిల్, ఆదినారాయణ, కృష్ణవేణికి ఒక్కొక్కరు రూ.30వేల నగదుతో పాటు సేవారత్న పురస్కారాలు అందుకున్నారు. అలాగే గుత్తి మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన వలంటీర్ షాకీర్ సేవారత్న పురస్కారం అందుకున్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



పెద్దవడుగూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం నాగరంగస్వామిని అభినందిస్తున్న నాయకులు



గుత్తి: జిల్లా ఉపాధ్యక్షుడు సీవీ రంగారెడ్డి

పెద్దవడుగూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పాశం నాగరంగస్వామి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. ఆయనను పలువురు సన్మానించారు.

గుత్తి: వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడిగా గుత్తి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు సీవీ రంగారెడ్డి ఎంపికయ్యారు. ఆయనను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

20న చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద గ్రామంలో లక్ష్మీచెన్నకేశవ స్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ ఉంటుందని గ్రామపెద్ద కేశవరెడ్డి గురువారం తెలిపారు. శని, ఆది, సోమవారం కుంభాభిషేకం, దేవతా కల్యాణం, గోపూజ, గణపతి పూజ, మహా మంగళహారతి, ప్రాణ ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయన్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు లక్ష్మీ చెన్నకేశవస్వామికి అభిషేకం, 10 గంటలకు చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. 12.30 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 19న రాత్రికి ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశామన్నారు. 20న ఉదయం 8గంటల నుంచి రాతిదూలం లాగుడు పోటీలు ఉంటాయని, మొదటి బహుమతి రూ.60 వేలు, రెండో బహుమతి రూ.40వేలు, మూడో బహుమతి రూ.20వేలు, నాలుగో బహుమతి రూ.15వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు అందజేస్తామని గ్రామపెద్దలు తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ- ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో హోండా షోరూం వద్ద గురువారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైక్‌లు ఎదురెదురుగా వేగంగా ఢీ కొన్నాయి. ఘటనలో బైక్‌లు డ్రైవ్ చేస్తున్న గుత్తికి చెందిన యువకులు గుర్రప్ప, టీమా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులనను 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కొరకు అనంతపురం రెఫర్ చేశారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అశత్థంలో మాజీ మంత్రి



అశ్వత్థ నారాయణస్వామిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ

పెద్దపప్పూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అశ్వత్థంలోని నారాయణస్వామిని గురువారం మాజీ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాస రెడ్డి, ఈఓ సుబ్రమణ్యం,ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీగా షేక్షావలి

శింగనమల: మండల ప్రభుత్వ ఖాజీగా తరిమెలకు చెందిన షేక్ షేక్షావలిని నియమించారు. తనను ఖాజీగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

యల్లనూరు: మండలంలోని గొడ్డుమర్రి, లక్షుంపల్లి, కల్లూరు గ్రామాల్లో ప్రజలకు ఓటుహక్కు వినియోగం, ఈవీఎంలు ఉపయోగించే విధానంపై సెక్టోరియల్ అధికారి నరేంద్ర ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హరిప్రసాద్, బీయల్‌ఓలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పుట్లూరు: మండలంలోని చింతకుంట క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. గురువారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఇసుక ట్రాక్టర్‌ను గుర్తించి మైనింగ్ అధికారులకు అప్పగించామన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

యల్లనూరు: మండలంలోని వెన్నపూసపల్లిలో శుక్రవారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినయోగం చేసుకోవాలని ఎంపీడీఓ వీరరాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరానికి రోగులు హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

యాడికి: గుంతకల్లులో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో మండలంలోని రాయలచెరువు గ్రామంలోని సీవీఆర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి కె.ప్రమీల ఎంపికైంది. త్వరలో గుంటూరులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని ఉపాధ్యాయులు తెలిపారు.

నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారిద్దాం

తాడిపత్రి: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినపుడే ప్రమాదాలను నివారించగలమని ఎంవీఐ రాజగోపాల్ అన్నారు. గురువారం రూరల్ పరిధిలోని చర్చి స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఎంవీఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. క్షతగాత్రులకు సహాయం అందించే వారికి ప్రభుత్వం రూ. 5 వేలను ప్రోత్సాహక బహుమతిగా అందజేయడంతో పాటు వారికి యోగ్యతా పత్రాలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పులబాధతో ఆత్మహత్యాయత్నం

అనంతపురం సిటీ: అనంతపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి నార్పల మండలం గడ్డంనాగేపల్లికి చెందిన నాగన్న కుమారుడు మురళి గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన మేరకు.. మురళీ కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్ చేసి.. అప్పులబాధ భరించలేక రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పాడు. వారు వెంటనే మురళీ చెప్పిన ప్రదేశానికి చేరుకున్నారు. అప్పటికే రైలు ఢీకొని అతను తీవ్ర గాయాలతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. వెంటనే 108 వాహనంలో అతన్ని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నగర శివారులోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని గుంతకల్లు రోడ్డులో చెరువు కట్ట వద్ద ఆటోలో నుంచి జారి కిందపడి దనుంజయ అనే వ్యక్తి గాయపడ్డాడు. గడేకల్లుకు చెందిన ధనుంజయ డీజిల్ ఆటోలో వెనుక భాగంలో కూర్చుని గుత్తికి వస్తుండగా చెరువు కట్ట వద్ద జారి కింద పడ్డాడు. గాయపడిన ధనుంజయను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.